టెన్త్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

బచ్చన్నపేట, ఏప్రిల్ 30 : మండలంలో 418 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాయగా వీరిలో 406 మంది ఉత్తీర్ణులయ్యారు. ఆదర్శ పాఠశాలలో ఎం వరుణ్(9.8 జీపీఏ), కేజీబీవీ నుంచి అస్మిత(9.3), జడ్పీఎస్ఎస్ పోచన్నపేటలో భవాని, అఖిల(9.5), పడమటికేశ్వాపూర్‌కుకు చెందిన వాసు, తేజ, రాజేశ్, స్పందన (9.2) సాధించారు. బచ్చన్నపేటలో 26 మందికి 23, కొన్నెలో 15 కి 15, కట్కూర్‌లో 35 మందికిగాను 34, పోచన్నపేటలో 24 మందికి 23, కేశిరెడ్డిపల్లిలో 10 మందికిగాను 9, కొడవటూరులో 8 మందికి 7, పడమటికేశ్వాపూర్ 53 మందికి 52, ఇటికాలపల్లిలో 19 కి 19 మంది, సాల్వాపూర్‌లో 11 కి 10 మంది, నారాయణపూర్‌లో 13 కి 10 మంది, కేజీబీవీ 40కి 40 మంది, ఆదర్శ పాఠశాలలో 96 మందికి 94 మంది ఉత్తీర్ణులయ్యారని నోడల్ అధికారి మూర్తి వెల్లడించారు. ఆదర్శ పాఠశాల విద్యార్థులు సమీరా (9.5), దాసారం నిహారిక (9.5) సాధించి మండలానికే వన్నె తెచ్చారని ప్రిన్సిపాల్ కర్ల కృష్ణవేణి తెలిపారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండలంలో 382 మంది పరీక్షలు రాయగా వీరిలో 375 మంది ఉత్తీర్ణులయ్యారు. 10/10 జీపీఏ సాధించిన విద్యార్థుల్లో నవాబుపేట హైస్కూల్‌కు చెందిన స్నేహ, ఎస్పీఆర్ ప్రైవేటు పాఠశాలకు చెందిన సాయిత, అక్షిత, మోడల్ స్కూల్ నుంచి బండి పూజిత, వీ యోగిని,అంజలి, సేతుకృష్ణప్రసాద్, నెల్లుట్ల హైస్కూల్‌కు చెందిన రామచందర్, నవాబుపేట హైస్కూల్‌కు చెందిన రుషిక, భవ్యశ్రీ , చీటూరుకు చెందిన బీ.నందిత,కస్తూర్బా పాఠశాలకు చెందిన దివ్య, ప్రగతి 9.7 జీపీఏ సాధించారు. కళ్లెం, వనపర్తి, చీటూరు, కుందారంతోపాటు ఎస్పీఆర్ ప్రైవేటు పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : మండలంలోని కంచనపల్లి, కుర్చపల్లి, ఇబ్రహీంపూర్, గోవర్ధనగిరి, భాంజీపేట, గబ్బెట, మండెలగూడెం పాఠశాలల్లో పదో తరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ కనబర్చారు. 14 ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా, ఆదర్శ పాఠశాలలతో పాటు నాలుగు ప్రైవేటు పాఠశాలలకు చెందిన 487 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. వీరిలో 475 మంది ఉత్తీర్ణులయ్యారు. 12 మంది ఫెయిలయ్యారు. వెల్ది ఆదర్శ పాఠశాలకు చెందిన కొంగరి పల్లవి, గూడెల్లి అనూష (9.5) జీపీఏతో మండల టాపర్లుగా నిలిచినట్లు నోడల్ అధికారి రఘునందన్‌రెడ్డి తెలిపారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల : మండలంలో 390 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, వీరిలో 386 మంది ఉత్తీర్ణులయ్యారు. కోలుకొండ ఉన్నత పాఠశాల విద్యార్థి భూక్యా నవీన్ 10 జీపీఏ సాధించాడు. సింగరాజుపల్లికి చెందిన జే కావ్య 9.8 జీపీఏ, కడవెండి నుంచి సీహెచ్ దివ్య, బీ శ్రావణి, కామారెడ్డిగూడెం నుంచి బీ మౌనిక, పెదమడూరు ఉన్నత పాఠశాల నుంచి జీ అనూష 9.7 జీపీఏ సాధించారు. ప్రైవేటు పాఠశాలల్లో బాలయేసు ఆంగ్ల ఉన్నత పాఠశాల నుంచి టీ హేమలత, కే. ఝాన్సీ భాయి 10 జీపీఏ సాధించగా, యామిని, సుస్మిత, శ్రావ్య, ఎనందిని, ప్రశాంతి విద్యానికేతన్ నుంచి వీ నవీన్ అనే విద్యార్థి 9.8జీపీఏ సాధించారు.

నర్మెటలో..

నర్మెట : టెన్త్ ఫలితాల్లో జడ్పీఎస్ఎస్ నర్మెట, వెల్దండ, అమ్మాపూర్, హన్మంతాపూర్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, కేజీబీవీ, మోడల్ స్కూల్ వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. జడ్పీఎస్ఎస్ మచ్చుపహాడ్‌లో 94.44శాతం, టీఎస్‌డబ్ల్యూఆర్ నర్మెట పాఠశాల 98.72శాతం ఉత్తీర్ణత సాధించాయి. మండలంలో 424 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 422 మంది ఉత్తీర్ణత సాధించారు. టీఎస్‌డబ్ల్యూఆర్‌లో ఎస్ దీక్షిత 10జీపీఏ సాధించింది. మోడల్ స్కూల్ విద్యార్థి రాజేశ్వరి 9.8జీపీఏ సాధించారు.

జనగామ టౌన్‌లో..

జనగామ చౌరస్తా : జనగామ పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆరుగురు 10/10 జీపీఏ మార్కులు సాధించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎండీ యాసిన్‌తో పాటు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్‌లో బీ దినేశ్, మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్‌లో గుగులోత్ జశ్వంత్, మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ (పెంబర్తి)లో చెరుకు మణి వర్ధన్, ఎం రాహుల్, కేజీబీవీ (చౌడారం)లో ఎం శ్రావణి 10జీపీఏ పొందారు.

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : జనగామ మండలం గానుగుపహాడ్ ఉన్నత పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించింది. పోలాల శ్రావ్యకు జీపీఏ 9.5 లభించిందని హెచ్ఎం వంగాల రాజేందర్ తెలిపారు. చౌడారం కేజీబీవీ విద్యార్థులు శ్రావణి 10 జీపీఏ, వినూత్న 9.8, అర్చిత 9.7 జీపీఏ సాధించారని స్పెషల్ ఆఫీసర్ రాణి తెలిపారు. మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల విద్యార్థులు 99.7 శాతం ఉత్తీర్ణత సాధించారని గురుకుల సమన్వయ అధికారి అనిత వెల్లడించారు. జనగామలోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో జస్వంత్ కుమార్ 10.0 జీపీఏ సాధించారని ప్రిన్సిపాల్ కుమారస్వామి తెలిపారు. మరోవైపు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : టెన్త్ ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన ఎడెల్లి రాంనర్సింహారెడ్డి కుమార్తె కావ్య 10జీపీఏ సాధించింది. మరియపురం సెయింట్ ఆన్స్ పాఠశాలలో చదువుతున్న కావ్య ప్రతిభ చూపింది.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 970 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. వీరిలో 32 మంది ఫెయిలయ్యారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన జీ రోహిత్, మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలకు చెందిన ఎం యశ్వంత్, సేయింట్ మేరిస్ పాఠశాలకు చెందిన అనుముల పూజ, హోలిక్రాస్ పాఠశాలకు చెందిన బత్తిని స్పందన 10 జీపి సాధించారు. కేజీబీవీ, మైనార్టి గురుకులం, బాలుర జ్యోతిరావు పూలే, చాగల్లు, సముద్రాల ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. శివునిపల్లి బాలుర హైస్కూల్‌లో 69 మందిలో ఆరుగురు ఫెయిలయ్యారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : మండల కేంద్రంలోని మోడల్ విద్యార్థిని నంచర్ల కీర్తి 10/10 జీపీఏ, పట్టూరి రీతిక 9.8, సోషల్ వేల్ఫేర్ బాలికల పాఠశాలలో ఉడుగుల రోహిత 9.8, చిర్ర స్వాతి 9.8, పత్తిపాక అంజలి 9.8, వల్లూరి శ్రీవాణి 9.8, సముద్రాల వర్షిత 9.7 జీపీఏ సాధించారు. మండలంలోని అన్ని పాఠశాల్లో 98.86 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ తెలిపారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : టెన్త్ ఫలితాల్లో మండలంలో 98.15 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఎన్‌వో పోతుగంటి నర్సయ్య తెలిపారు. 706 మంది పరీక్షకు హాజరుకాగా 693 మంది ఉత్తీర్ణులయ్యారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలల్లో పాలకుర్తి, ముత్తారం, బమ్మెర, దర్దేపల్లి ,మల్లంపెల్లి, గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలు ఉన్నాయి. మల్లంపల్లి పాఠశాలకు చెందిన కే అంజలి 9.8 జీపీఏ, పల్లవి(మల్లంపెల్లి), పీ అక్షయ్య (వావిలాల),దుర్గా ప్రసాద్ (విస్నూర్) 9.7 జీపీఏ సాధించారు, కేజీబీవీలో 33 మందిలో అందరూ ఉత్తీర్ణులయ్యారని పాఠశాల ప్రత్యేక అధికారి నవీన తెలిపారు.

పెదతండాలో గ్రామదేవతల పండుగ

దేవరుప్పుల, ఏప్రిల్ 30: మండలంలోని పెదతండాలో మంగళవారం గ్రామ దేవతల పండుగలు నిర్వహించారు. గిరిజన కుటుంబాలు ఇంటింటా దుర్గమ్మ, ఎల్లమ్మ, ముత్యాలమ్మ వేడుకలు జరుపుకున్నారు. అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. బంధుమిత్రులు రావడంతో ఇంటింటా విందు భోజనాలు చేశారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీ గుగులోత్ ఆశాజ్యోతి, బీఆర్ఎస్ నాయకులు వీరారెడ్డి అశోక్‌రెడ్డి, మాజీ స ర్పంచ్ గుగులోత్ కోక్యానాయక్, చంద్రబాను, బాషా, చిన్నా, ఆటన్న, గేమా, బిచ్యా, పవన్, జగన్, కిషన్, భద్రు, లక్కా తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **POLALA SRUJANA, W/o. POLALA MANORANJAN,** R/o. H.No. 1-7-1229, Road No.3, Advocates Colony, Hanamkonda-506001, T.S. Have Changed My Surname to **KOTA SRUJANA** and solemnly declare.
NTW-00

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

'పది' ఫలితాల్లో 4వ స్థానం



కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు పుష్పగుచ్ఛం అందిస్తున్న డీఈవో కే రాము

- **రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన జనగామ జిల్లా**
- **విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 98.16**
- **ఫలితాల్లో బాలికలదే పైచేయి**

యాజమాన్యం	పాఠశాలలు	ఉత్తీర్ణులైనవారు	శాతం	10జీపీఏ
ప్రభుత్వ	1	83	97.65	–
జిల్లా పరిషత్	102	2556	97	5
ఎస్సీ వెల్ఫేర్	4	292	97.99	2
ట్రైబల్ వెల్ఫేర్	2	154	99.35	1
బీసీ వెల్ఫేర్	5	357	99.72	10
మైనార్టీ వెల్ఫేర్	2	104	99.05	1
రెసిడెన్షియల్	1	69	100	11
మాడల్ స్కూల్స్	8	744	98.80	1
కేజీబీవీ	12	469	98.74	1
ఆశ్రమ పాఠశాలలు	2	90	96.77	–
ఎయిడెడ్	3	29	90.63	–
ప్రైవేట్ స్కూల్స్	40	1622	99.27	101
మొత్తం	**182**	**6569**	**98.16**	**133**

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 30 : పదో తరగతి ఫలితాల్లో జనగామ జిల్లా 98.16 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో నాలుగో స్థానం సాధించింది. మంగళవారం వెలువడిన ఫలితాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో టాప్‌లో నిలిచింది. జిల్లాలో 3076మంది బాలురు, 3493 మంది బాలికలతో మొత్తంగా 6569మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి రాము తెలిపారు. 123మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. బాలుర ఉత్తీర్ణత శాతం 97.59 కాగా, బాలికల ఉత్తీర్ణత శాతం 98.67నమోదైంది. ప్రస్తుతం జిల్లాలో వెలువడిన 'పది' ఫలితాల్లో బాలికలే పైచేయిగా నిలిచారు. గతేడాది వెలువడిన ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లా పదో స్థానంలో నిలువగా, ఈ ఏడాది మెరుగైన ఫలితాలతో నాలుగో స్థానం సాధించింది. దీంతో జిల్లా విద్యాశాఖ అధికారులు ఆనందం వ్య క్తం చేస్తూ కలెక్టరేట్‌లో స్వీట్లు పంపిణీ చేశారు. కలెక్టర్ షేక్ రిజ్వాన్ బా షాను డీఈవో రాము మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లాలోని పాఠశాల యాజమాన్యాల వారీగా 4 బీసీ వెల్ఫేర్లు, కేజీబీవీ, మోడల్ స్కూల్, రెసిడెన్షియల్, మైనార్టీ రెసిడెన్షియల్, 2 సోషల్ వెల్ఫేర్లు, ట్రైబల్ వెల్ఫేర్, 5 జడ్పీహెచ్ఎస్‌తో పాటు 19 ప్రైవేట్ పాఠశాలలు కలిపి మొత్తంగా 35 స్కూల్స్ 10/10 జీపీఏ సాధించాయి. ఇందులో 133 మంది విద్యార్థులు 10 జీపీఏ పొందారు. జిల్లాలో అన్ని యాజమాన్యాల కింద పనిచేస్తున్న 108 పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి.

మాట్లాడుతున్న పల్లా సుందర్‌రాంరెడ్డి

కడియంపై వ్యతిరేకతే బీఆర్ఎస్‌కు కలిసొస్తుంది

జిల్లా నాయకుడు పల్లా సుందర్‌రాంరెడ్డి

దేవరుప్పుల, ఏప్రిల్ 30: కారు గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరడంతో ప్రజలు దీనిని వ్యతిరేకిస్తున్నందున పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు కలిసొస్తుందని జిల్లా నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి అన్నారు. స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్‌లో ఎన్నో పదవులు అనుభవించిన కడియం శ్రీహరి ఉద్యమ నేత కేసీఆర్‌కు మోసం చేశారన్నారు. అవకాశవాదంతో కాంగ్రెస్‌లో చేరి కూతురు కావ్యకు వరంగల్ ఎంపీ స్థానం నుంచి టికెట్ ఇప్పించుకున్నాడన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక నెరవేర్చలేదని, దీనిపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు మెజారిటీ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింత రవి, నాయకులు బస్వ మల్లేశ్, జోగు సోమనర్సయ్య, కుతాటి నర్సింహులు, సుడిగెల హనుమంతు, వంగ అర్జున్, కొండాజీ, బొందుగుల సోమయ్య, శీల తిరుమలేశ్, నవీన్‌నాయక్, కృష్ణ, ఆనంద్, జక్కుల కుమార్, పరశురాములు,పల్సం నర్సింహ, నగేశ్, చింతకింది నగేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయం కోసం భద్రాద్రిలో పూజలు



భద్రాచలంలో పూజలు చేస్తున్న నాయకులు

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 30 : పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించాలని కోరుతూ జనగామకు చెందిన నాయకులు మంగళవారం భద్రాచలంలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా తిప్పారపు విజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలోని రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచనలతో ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పానుగంటి ప్రవీణ్ కుమార్, కన్నారపు వంశీకృష్ణ, సీసా రాజు గౌడ్ పాల్గొన్నారు.

అవకాశవాది కడియంకు గుణపాఠం చెప్పాలి

లింగాలఘనపురంలో మాట్లాడుతున్న అరూరి రమేశ్

లింగాలఘనపురం, ఏప్రిల్ 30 : నమ్మిన వారిని నట్టేట ముంచే కడియం శ్రీహరి అవకాశవాదంతో కాంగ్రెస్‌లో చేరి తన కూతురును ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దింపారని బీజేపీ వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్ విమర్శించారు. మండలంలోని జీడికల్ ఆలయంలో ఆయన మంగళవారం ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారం చేశారు. లింగాలఘనపురం, నెల్లుట్లలో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన దళితుడినైన తనను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి అవకాశవాదంతో కాంగ్రెస్‌లో చేరారని ఎద్దేవా చేశారు. టీడీపీ హయాంలో దివంగత ఎన్టీఆర్‌ను, అనంతరం చంద్రబాబుకు వెన్నుపోటు పొడిచారని గుర్తు చేశారు. టీడీపీ పాలనలో కడియం శ్రీహరి దళితుల భూములను ఆక్రమించారని ఆయన ఆరోపించారు. ఏ చిన్న అవకాశం వచ్చినా కాంగ్రెస్‌కు వెన్నుపోటు పొడిచి ప్రభుత్వాన్ని కూల్చుతారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి, మండల అధ్యక్షుడు ప్రజ్ఞాపురం ఆంజనేయులు, నాయకులు గొరిగె సంపత్, సోమిడి వెంకట్‌రెడ్డి, అశోక్, చౌదరపెల్లి సతీశ్, చారబుడ్ల రమేశ్‌రెడ్డి, కేమిడి నాగరాజు, కేమిడి వీరస్వామి పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న రాజారావు

ప్రతి కూలీకి పని కల్పించాలి

బచ్చన్నపేట, ఏప్రిల్ 30 : ఉపాధి హామీ పథకంలో ప్రతి కూలికి పని కల్పించడంతోపాటు రోజుకు రూ.300 కూలీ లభించేలా చూడాలని ఉపాధిహామీ పథకం రాష్ట్ర అధికారి రాజారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు తమ్మడపల్లి, ఆలింపూర్‌లో ఉపాధిహామీ పనులు జరుగుతున్న ప్రదేశాలకు వెళ్లి ఆయన కూలీలతో మాట్లాడారు. పని ప్రదేశాల్లో నీడ, తాగునీటి వసతి కల్పించాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీవో చంద్రశేఖర్, ఏపీవో కృష్ణ, టీఏలు కరుణాకర్, భాను, ఎఫ్ఏలు రాజేశ్వర్, ఆంజనేయులు, భారతి పాల్గొన్నారు.

కంచనపల్లిలో పోలీసుల కవాతు

కంచనపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

రఘునాథపల్లి ఏప్రిల్ 30 : మండలంలోని కంచనపల్లిలో జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా ప్రలోభాలకు గురిచేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఎస్సై దూదిమెట్ల నరేశ్ పాల్గొన్నారు.

శివునిపల్లి, ఇప్పగూడెంలో..

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 30 : మండల కేంద్రంతోపాటు శివునిపల్లి, ఇప్పగూడెం గ్రామాల్లో సీఆర్‌పీఎఫ్ బలగాలతో మంగళవారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ భీమ్‌శర్మ మాట్లాడుతూ ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల్లో తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించుకునే అవకాశం ప్రజలకుందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ ముస్క రాజు, ఎస్సైలు నాగరాజు, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

గ్రామాల్లో గద్దర్ విగ్రహాలను ప్రతిష్టించాలి

దేవరుప్పుల, ఏప్రిల్ 30: ప్రజాయుద్ధనౌకా, గాయకుడు గద్దర్ విగ్రహాలను గ్రామాల్లో ప్రతిష్టించుకోవాలని మహాజన గళం, మహాజన కల్చరల్ ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు సురేశ్‌మహాజన్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం కరపత్రాలను ఆవిష్కరించారు. కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి నేత జేరిపోతుల పరశురాం మాట్లాడుతూ గద్దర్ వీరాభిమాని సురేశ్ వారి స్వగ్రామం సింగరాజుపల్లిలో గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలుపడం ఆనందకరమన్నారు. ప్రజాసంఘాల నాయకులు జగన్, సూర్యపాల్, మహేశ్, మేడ స్వామి, కవి, గాయకులు మేడ కృష్ణ, గుగ్గిల్ల సురేశ్ పాల్గొన్నారు.

తనిఖీల్లో రూ.3.69 లక్షలు పట్టివేత

నర్మెట, ఏప్రిల్ 30: మండలంలోని జనగామ-హుస్నాబాద్ రహదారిపై మంగళవారం నర్మెట పోలీసులు వాహనాల తనిఖీ చేసి రూ.3,69,000ను సీజ్ చేశారు. సీఐ సాయి రమణ, ఎస్సై శ్రీకాంత్ తనిఖీల్లో పాల్గొన్నారు. జనగామ పట్టణానికి చెందిన కొత్తం శ్రీనివాస్‌కు చెందిన నగదుకు సరైన పత్రాలు చూపకపోవడంతో సీజ్ చేశారు. తనిఖీల్లో కానిస్టేబుళ్లు ధనుంజయ్, రాజు పాల్గొన్నారు.

రూ. లక్షా 4,500 సీజ్

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 30 : మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై మంగళవారం తనిఖీ నిర్వహించి రూ.లక్షా 2,500 నగదు సీజ్ చేసినట్లు సీఐ ముస్క రాజు తెలిపారు. చాగల్లుకు చెందిన ఆకుల నర్సింగం బైక్‌లో నగదు తీసుకెళ్తుండగా స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

గిర్నితండాలో రూ.69 వేలు..

కొడకండ్ల, ఏప్రిల్ 30 : మండలంలోని మొండ్రాయి గిర్నితండా చెక్‌పోస్టు వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో రూ.69 వేలు సీజ్ చేసినట్లు పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. చిల్పూరు మండలానికి చెందిన మాలోత్ చంద్రు ఎలాంటి పత్రాలు లేకుండా నగదు తీసుకెళ్తుండడంతో సీజ్ చేశామన్నారు. దేవరుప్పుల ఎస్సై చెన్నకేశవులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నర్మెట, ఏప్రిల్ 30 : కన్నెబోయినగూడేనికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గొల్లపల్లి కరుణాకర్ తండ్రి చంద్రయ్య(70) అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. మృతదేహానికి ప్రజాప్రతినిధులు, నాయకులు నివాళులర్పించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పెద్ది రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ కంతి రాజలింగం రూ.5వేల చొప్పున సాయమందించారు.

ఎమ్మెల్యే పదవికి శ్రీహరి రాజీనామా చేయాలి

మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

కోనాయిచలంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

జఫర్‌గఢ్, ఏప్రిల్ 30 : కారు గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరికి దమ్ముంటే తన పదవికి రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారపల్లి సుధీర్‌కుమార్‌తో కలిసి మంగళవారం మండలంలోని రఘునాథపల్లి, కూనూరు, తిడుగు, కోనాయిచలం, సాగరం, తిమ్మంపేట, రేగడితండా, శంకర్‌తండా, తమ్మడపల్లి(ఐ), ఉప్పుగల్లు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడు పల్లెపాటి జయపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో రాజయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తల కష్టార్జితంతో ఎమ్మెల్యే గెలిచిన కడియం శ్రీహరికి నైతిక విలువలుంటే తన పదవికి రాజీనామా చేసి మాట్లాడాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానిస్తేనే కాంగ్రెస్‌లో చేరానని చెబుతున్న కడియం శ్రీహరి రేపు నరేంద్రమోదీ రమ్మంటే బీజేపీలో చేరరనే నమ్మకం ఏమిటని ప్రశ్నించాడు. వరంగల్ ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో కడియం శ్రీహరి ఓ శకుని అన్నారు. పాలకుర్తి నుంచి మాజీ మంత్రి దయాకర్ రావు ఏడుసార్లు గెలిచి ఒకసారి ఓడిపోతే ఓ అమ్మాయి చేతిలో ఓడి పోయాడని చెబుతున్న కడియం శ్రీహరి 14 ఏళ్లు మంత్రిగా ఉండి ఎమ్మెల్యేగా మూడు సార్లు ఓడిపోయిన విషయాన్ని మరిచాడా అని గుర్తు చేశారు. అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరి కూతురుకు టికెట్ ఇప్పించుకున్న కడియం శ్రీహరికి ప్రజలు ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని రాజయ్య కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కోనాయిచలంలో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్ దుర్గామాత ఆలయంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, ఆకుల కుమార్, సురేష్‌కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వీధి దీపాలను పునరుద్ధరించాలి : ఎంపీపీ

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గోవర్ధన్

నర్మెట, ఏప్రిల్ 30: గ్రామాల్లో వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున వెంటనే అధికారులు వీటిని పునరుద్ధరించాలని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీలు మాట్లాడు